రోడ్డు ప్రమాద బాధితులకు
**ఉచిత వైద్యం**

1.5 లక్షల వరకు క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్
గరిష్ఠంగా ఏడు రోజుల పాటు చికిత్స
కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ

› 11





మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


బుధవారం WEDNESDAY 7.5.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12+4+8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 332 ‖ వెల (Price) రూ.6.50

దశమి

బుధవారం, సూర్యోదయం: 5-47, సూర్యాస్తమయం: 6-38. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం శుక్ల పక్షం తిథి: దశమి ఉదయం 10-20 వరకు, తదుపరి ఏకాదశి. నక్షత్రం: పూర్వఫల్గుణి సాయంత్రం 6-17 వరకు. వర్జ్యం: రాత్రి 2-18 నుంచి తెల్లవారుజామున 4-06 వరకు. రాహుకాలం: పగలు 12-12 నుంచి పగలు 1-48 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-47 నుంచి పగలు 12-38 వరకు. అమృతకాలం: పగలు 11-14 నుంచి పగలు 12-59 వరకు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


రాష్ట్రం దివాలా తీసిందని దివానా మాటలు చెప్తున్నవ్.. మరి నీ కుటుంబ ఆస్తులు ఎట్ల పెరుగుతున్నయ్? అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే మీ సోదరుడు జగదీశ్వర్‌రెడ్డి స్వచ్ఛ్ బయో కంపెనీ పేరిట వెయ్యి కోట్లు.. మీ అల్లుడు వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎట్ల ముందుకొచ్చిండ్రు? మీ అన్న తిరుపతిరెడ్డి లగచర్లలో లంబాడాల భూములు ఎట్ల గుంజుకుంటున్నడు? దివాలా తీసిన మీ వియ్యంకుడికి చెందిన కంపెనీ అప్పు మీరు అధికారంలోకి రాగానే ఎలా మాఫీ అయింది? మీరు నివాసముంటున్న జూబ్లీహిల్స్ ప్యాలెస్ మూడింతలు ఎట్ల పెరిగింది?

**- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

- ధరలు పెంచుడు కాదు.. బుర్ర పెంచుకో..
- దొంగ చేతికి తాళాలిచ్చింది కాంగ్రెస్ పార్టీయే
- అధికారంలోకి వస్తమని అనుకోక అడ్డగోలు హామీలు
- ఇప్పుడు ఏం చేయాలో తెలియక దొంగ మాటలు
- కోస్క తినుటానికి నువ్వు కోత మామిడి కాయవా?
- నిన్ను తినుడు కాదు.. నువ్వే రాష్ట్రాన్ని కాల్చుక తింటున్నవ్
- ఢిల్లీకి మూటలు పంపుడైతలేదు దివాలా తీసిన అని ఐపీ పెట్టి పో..



# కాడి పారేసిన రేవంత్

- నీ అంత అసమర్థ పాలకుడు మరొకరు లేరని తేలింది
- 17 నెలల్లో తెలంగాణ ఆదాయం ఎందుకు పెరగలేదు?
- అనుముల కుటుంబం ఆస్తులు ఎట్ల పెరిగినయో చెప్పు?
- మీ అన్న, అల్లుడికి రూ.వేల కోట్లు ఎట్ల వచ్చినయ్?
- నీ వియ్యంకుడి కంపెనీ అప్పులు ఎట్ల రైటాఫ్ అయినయ్?
- దివాలా తీసింది రాష్ట్రం కాదు..కాంగ్రెస్ నేతల బుర్రలు
- అప్పులు తెచ్చి కేసీఆర్ లక్షల కోట్ల ఆస్తులు సృష్టించిండ్రు
- నువ్వు ఒక్క ఇటుకైనా పేర్చినవా? కాలువైనా తవ్వినవా?
- పీఆర్సీ అడిగితే ఉద్యోగులను విలన్లుగా చిత్రీకరిస్తారా?
- నోట్లతో దొరికిపోయిన దొంగను అంతా దొంగే అంటరు
- వ్యక్తిగతంగా ఎన్ని తిట్టినా భరించినం.. అవమానాలు పడ్డం
- మమ్మల్ని ఎన్ని తిట్టినా పడుతం.. కానీ, తెలంగాణ ప్రతిష్ఠను దెబ్బతీసేలా మాట్లాడితే మాత్రం సహించేది లేదు రేవంత్
- కేసీఆర్‌ను దూషిస్తే నాలుక చీరేస్తం : కేటీఆర్ హెచ్చరిక



## ... పాలన చేతగాకుంటే దిగిపో

- 43 సార్లు ఢిల్లీకి పోయి.. 43 పైసలైనా తెచ్చినవా?
- బీఆర్‌ఎస్ పదేండ్ల అప్పు కేవలం రూ.4,17,000 కోట్లు
- రూ.18 వేల కోట్ల ఆదాయంతో రాష్ట్రాన్ని అప్పగించినం
- అసలు, మిత్తిపై అడ్డగోలుగా అబద్ధాలు చెప్తున్న రేవంత్
- ఎక్సైజ్ ఆదాయం మినహా.. అన్ని రాబడులు తగ్గినయ్
- 170 కోట్ల లంచమిచ్చి భూములు బ్రోకర్లకు ఇచ్చిండ్రు
- రేవంత్‌రెడ్డీ.. సర్కారును నడుపుతున్నవా.. సర్కసా?
- ఢిల్లీ పార్టీలను నమ్మితే గోసేనని కేసీఆర్ చెప్పింది నిజం
- కాంగ్రెస్ మ్యానిఫెస్టో ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్

హైదరాబాద్, మే 6 (నమస్తే తెలంగాణ): రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈ 17 నెలల్లో రాష్ట్ర ఆదాయాన్ని ఎందుకు పెంచలేకపోయిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. 2014లో రూ.51,000 కోట్లు ఉన్న రాష్ట్ర ఆదాయాన్ని 2024 నాటికి రూ.2 లక్షల కోట్లకు కేసీఆర్ పెంచారని గుర్తుచేశారు. 'రాష్ట్ర ఆదాయం ఎందుకు పెరగదు? అనుముల కుటుంబ ఆస్తులు ఎట్లా పెరిగినయి?' అని నిలదీశారు. ఈ రహస్యాన్ని రాష్ట్ర ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకారం.. పీఆర్సీ, డీఏలు అడిగితే ప్రభుత్వ ఉద్యోగులను ప్రజల ముందు విలన్లుగా చిత్రీకరిస్తారా? అని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో తాము ఉద్యోగులతో కలిసి పోరాటం చేశామని, వారితో తమది పేగుబంధమని పేర్కొన్నారు. నిన్న రేవంత్‌రెడ్డి › 2వ పేజీలో

### అవును.. కేసీఆర్ అప్పు చేసిండ్రు

కల్పతరువులాంటి కాళేశ్వరాన్ని కట్టి ధాన్యం పండించడంలో తెలంగాణను పంజాబ్, హర్యానా కంటే ముందు నిలబెట్టిండ్రు.

వలసల జిల్లాగా పేరొందిన పాలమూరు గోస తీర్చేందుకు పాలమూరు-రంగారెడ్డి పథకం చేపట్టి 90 శాతం పూర్తిచేసిన్రు..కానీ మీరు మోటర్లు కూడా ఆన్ చేయలేదు.

### అవును.. కేసీఆర్ అప్పు చేసిండ్రు

రూ.30 వేల కోట్లతో మిషన్ భగీరథ పథకం తెచ్చి ఇంటింటికీ మంచినీళ్లిచ్చిన్రు. నువ్వు కనీసం ఆ ప్రాజెక్టును నడుపలేకపోతున్నవ్.

లక్ష విద్యుత్తు మెగావాట్ల లోటుతో ఉన్న తెలంగాణను 24 గంటలు కరెంటిచ్చి వెలుగు జిలుగుల తెలంగాణగా మార్చిన్రు.

### అవును.. కేసీఆర్ అప్పు చేసిండ్రు

రైతుబంధు పథకం తెచ్చి 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో 73,000 కోట్లు జమజేసిన్రు. రూ.29,000 కోట్ల రైతుల అప్పు తీర్చిన్రు. 24 గంటల కరెంటిచ్చి 60 వేల కోట్ల భారాన్ని దింపిన్రు.

హైదరాబాద్‌లో 36 పై ఓవర్లు కట్టిన్రు. హైదరాబాద్ మెట్రో మొదటి దశ పూర్తిచేసిన్రు. ఓ అఖండమైన సెక్రటేరియట్‌ను కట్టిన్రు. ఓ అద్భుతమైన 125 అడుగుల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించిండ్రు. తెలంగాణ అమరుల స్మారకార్థం అమరజ్యోతిని నిర్మించిండ్రు.

### అవును.. కేసీఆర్ అప్పు చేసిండ్రు

32 మెడికల్, 32 నర్సింగ్ కాలేజీలు పెట్టిండ్రు. 1022 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిండ్రు. ఊరూరికీ రైతువేదిక కట్టిండ్రు. పల్లెపల్లెనా డంపింగ్ యార్డు, ప్రకృతి వనం, వైకుంఠధామం కట్టిండ్రు. 32 జిల్లాల్లో కలెక్టరేట్లు కట్టిండ్రు. ఆఖరికి మీరు అందాల పోటీలపై రివ్యూ చేస్తున్న కమాండ్ కంట్రోల్ సెంటర్ కూడా కేసీఆరే కట్టిండ్రు.

### మరి కాంగ్రెస్ చేసిందేందో చెప్పు?

17 నెలల్లో రూ.1.7 లక్షల కోట్ల అప్పుతెచ్చి ఒక్క ఇటుకైనా పేర్చినవా? ఒక్క మంచిపనైనా చేసినవా?

## ఉద్యోగుల సమస్యలపై త్రిసభ్య కమిటీ › 3

వారంలోగా చర్చించి నివేదికివ్వాలని ఆదేశాలు

చర్చల కమిటీ.. ఇది నాలుగోది › 3

## ఆర్టీసీ సమ్మె వాయిదా!

- కార్మిక సంఘాలను విభజించి, విడివిడిగా చర్చలు జరిపిన మంత్రి పొన్నం
- సమస్యలు పరిష్కారం కాకపోతే తప్పక సమ్మెకు వెళ్తాం: ఆర్టీసీ జేఏసీ › 5

ఆర్బీఐ నుంచి మరో 2 వేల కోట్ల అప్పు › 6

## తెలంగాణ ఇజ్జత్ పాయె! › 3

- అనాలోచిత వ్యాఖ్యలతో రాష్ట్రం పరువు తీస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి
- ఆర్థికం బాగోలేదని, ఎక్కడా అప్పులు పుట్టడం లేదంటూ గగ్గోలు
- సాక్షాత్తూ ముఖ్యమంత్రే చెప్పడంతో నేషనల్ మీడియాలో హెడ్‌లైన్స్
- 'దివాలా తెలంగాణ' అంటూ ఏకిపారేస్తున్న జాతీయ మీడియా
- 'తెలంగాణ కటాకట్ ఫాలౌట్' అంటూ టైమ్స్‌నౌలో బులెటిన్ కూడా
- ఇలాగైతే తెలంగాణను ఎవరు నమ్ముతారంటూ ఆర్థిక నిపుణుల ప్రశ్న

## క్యాటగిరీ-2లో హైదరాబాద్

### నగరంలో 4 చోట్ల నేడు మాక్ సెక్యూరిటీ డ్రిల్

- సా.4.00-4.30 వరకు ఆపరేషన్ అభ్యాస్
- దేశవ్యాప్తంగా 244 జిల్లాల్లో సన్నాహాలు
- యుద్ధ సన్నద్ధతపై ప్రజలకు అవగాహన
- సరిహద్దుల్లో గర్జించనున్న యుద్ధ విమానాలు
- రెండు రోజులపాటు వాయుసేన విన్యాసాలు

హైదరాబాద్, మే 6: పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం బుధవారం దేశవ్యాప్తంగా సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నది. ఆపరేషన్ అభ్యాస్ పేరిట దేశవ్యాప్తంగా 244 సివిల్ డిఫెన్స్ డిస్ట్రిక్ట్స్‌లో ఈ డ్రిల్స్ నిర్వహించనున్నారు. పాక్‌తో అంతర్జాతీయ సరిహద్దు, అణుప్లాంట్లు, సైనిక స్థావరాల వంటి కీలక సదుపాయాలు, జనాభా వంటి అంశాల ఆధారంగా ఈ జిల్లాలను మూడు క్యాటగిరీలుగా విభజించగా, హైదరాబాద్‌ను క్యాటగిరీ-2లో చేర్చారు. నగరంలో నాలుగు (సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్‌బాగ్ డీఆర్‌డీవో, మౌలాలి ఎన్‌ఎఫ్‌సీ) ప్రదేశాల్లో ఈ సెక్యూరిటీ డ్రిల్స్ జరగనున్నాయి. ఈ సందర్భంగా అత్యవసర పరిస్థితుల్లో ఎలా › IIవ పేజీలో



మంగళవారం జమ్ములో నిర్వహించిన మాక్ డ్రిల్‌లో పాల్గొన్న విద్యార్థులు

ఇప్పటికే రాలిన మట్టిపూలు **492**



రవీందర్‌రెడ్డి (ఫైల్)

## నలుగురు రైతుల ఆత్మహత్య

దిగుబడులు రాక.. అప్పులు మోయలేక తీవ్రమనస్తాపంతో బలవన్మరణం

సిద్దిపేట, నిర్మల్, మంచిర్యాల జిల్లాల్లో విషాదం

దుబ్బాక/తానూర్/జైపూర్/భైంసాటౌన్, మే 6: దిగుబడులు రాక.. చేసిన అప్పులు తీర్చేమార్గం లేక తీవ్ర మనస్తాపంతో నలుగురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటనలు సిద్దిపేట, నిర్మల్, మంచిర్యాల జిల్లాల్లో చోటుచేసుకున్నాయి. వివరాలు ఇలా.. సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలోని దుంపలపల్లికి చెందిన అండెం రవీందర్‌రెడ్డి (36) తనకున్న రెండెకరాల్లో వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. సాగునీటి కోసం పొలంలో మూడు బోరు బావులు తవ్వించినా చుక్కనీరు పడలేదు. బోర్లు వేసినందుకు చేసిన అప్పులు పెరిగిపోయాయి. ఈ అప్పులు ఎలా తీర్చాలో తెలియక › 6వ పేజీలో

## వెదిరె శ్రీరాంతో సీఎం రేవంత్ భేటీ!

- కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంతనాలు
- పాల్గొన్న నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్
- ఎన్డీఎస్‌ఏ నివేదికపై చర్చించినట్టు సమాచారం
- ఇరిగేషన్ శాఖ అధికారులనూ అనుమతించలే
- భేటీ ఆంతర్యంపై ఇరిగేషన్ శాఖలో తీవ్ర చర్చ

హైదరాబాద్ , మే 6 (నమస్తే తెలంగాణ): ఆయన ఓ బీజేపీ నేత. కేంద్ర జల్‌శక్తి శాఖ మాజీ సలహాదారు. ఎన్‌డబ్ల్యూడీఏ నదుల అనుసంధానం ప్రాజెక్టుల టాస్క్‌ఫోర్స్ కమిటీ చైర్మన్‌గా పనిచేశారు. కేంద్రంలోని ఎన్డీయే సర్కారులో నిన్నమొన్నటి వరకు కీలకంగా పనిచేశారు. అటు సీడబ్ల్యూసీలో, ఇటు కేంద్ర జల్‌శక్తి శాఖలోనూ చక్రం తిప్పారు. కానీ, ప్రస్తుతం ఆయనకు ఏ హోదా లేదని సీడబ్ల్యూసీ అధికారులే వెల్లడిస్తున్నారు. కానీ, ఇప్పుడు ఆయన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ కావడం ఆసక్తికరంగా మారింది. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ మంత్రి › 8వ పేజీలో



పుష్కర ఘాట్ కబ్జా చేసి కట్టిన నిత్యహారతి మండపం

## ఆంధ్రా సాములోరా? బాసర అమ్మవారా?

- బాసరలో పుష్కరఘాట్‌ను కబ్జా చేసిన స్వామీజీ
- గోదావరి నిత్య హారతి కార్యక్రమంతో వసూళ్ల దందా
- భక్తి ముసుగులో రోజుకు 50 వేల నుంచి లక్ష కలెక్షన్లు
- ఉదయం పూట ఘాట్ అద్దెకిస్తూ మరోరకం వ్యాపారం
- లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ధ్వంసంతో ప్రస్థానం
- శ్రీ వేద భారతి పాఠశాల నిర్వాహకుడిపై ఆరోపణలు
- ఘాట్‌లో అడుగుపెట్టేందుకు వణుకుతున్న అర్చకులు
- అమ్మవారి ఉనికికే ప్రమాదమంటున్న స్థానికులు › 6



## ఓఎంసీ కేసులో సబిత నిర్దోషి

- క్లీన్‌చిట్ ఇచ్చిన నాంపల్లి సీబీఐ కోర్టు
- 15 ఏండ్ల విచారణ అనంతరం తీర్పు
- నాడు కన్నీళ్లతో కోర్టు మెట్లెక్కానన్న సబిత
- వెన్నంటి నిలిచిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన మాజీ మంత్రి

హైదరాబాద్/నాంపల్లి క్రిమినల్ కోర్టులు, మే 6 (నమస్తే తెలంగాణ) : ఓబుళాపురం మైనింగ్ కేసులో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని నాంపల్లిలోని సీబీఐ కోర్టు నిర్దోషిగా ప్రకటించింది. దాదాపు 15 ఏండ్లపాటు సుదీర్ఘంగా సాగిన ఈ కేసులో మంగళవారం సీబీఐ కోర్టు జడ్జి రఘురామ్ తీర్పు వెలువరించారు. ఈ కేసులో ఐదుగురిని దోషిగా తేల్చిన కోర్టు సబిత సహా మరొకరికి క్లీన్‌చిట్ ఇచ్చింది. ఈ కేసులో సబిత తొమ్మిదో నిందితురాలిగా ఉన్నారు. అప్పట్లో గనులశాఖ మంత్రిగా ఉన్న సబితను సీబీఐ నిందితురాలిగా చేర్చింది. ఆమెతోపాటు నిందితునిగా ఉన్న అప్పటి పరిశ్రమలశాఖ కార్యదర్శి కృపానందంను కూడా కోర్టు నిర్దోషిగా ప్రకటించింది. తీర్పు వెలువడిన అనంతరం సబిత కోర్టు ప్రాంగణంలో మీడియాతో మాట్లాడారు. ఈ కేసులో 12 ఏండ్ల క్రితం తాను కన్నీళ్లతో కోర్టు మెట్లు ఎక్కానని తెలిపారు. ఏ తప్పూ చేయకపోయినా నిందితురాలిగా చేర్చినందుకు బాధకు గురయ్యానని అన్నారు. ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నానని చెప్పారు. ప్రతి ఎన్నికల సమయంలో ఈ కేసును ఆసరాగా తీసుకుని ప్రతిపక్షాలు తనపై తప్పుడు ప్రచారం చేశాయని అన్నారు. అవినీతిపరురాలని, జైలుకు వెళుతుందని తనపై ఆరోపణలు చేసినప్పటికీ తన వెన్నంటే ఉండి గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. న్యాయ › 6వ పేజీలో

## గాలి జనార్దన్‌రెడ్డికి ఏడేండ్ల జైలు › 6

మరో నలుగురికి అదే శిక్ష, 10వేల చొప్పున జరిమానా

## జూన్ 8,9 తేదీల్లో చేప ప్రసాదం పంపిణీ › 6


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates


| | | |
|---|---|---|
| 12 Eggs Retail Rate ₹ 68 | Ex Farm Live Bird kg 145 | Dressed with Skin kg 242 |
| | Retail Live Bird kg 167 | Skin Less kg 276 |

Conditions Apply

Issued in the interest of consumers


# ఆగ్రోస్.. 10% కమీషన్

### ఓ రాజకీయ నేత వసూళ్ల దందా.. ముడుపు ముడితేనే బిల్లులు క్లియర్



- బహిరంగంగానే కాంట్రాక్టర్లకు బెదిరింపులు
- లబోదిబోమంటున్న సరఫరాదారులు
- రైతులకు శాపంగా మారిన కమీషన్ దందా
- ధాన్యం కొనుగోలు పరికరాల సరఫరాలో ఆసల్యం
- తన వాళ్లకు టెండర్ ఇప్పించేందుకు రంగం సిద్ధం
- అందులో భాగంగానే మూడుసార్లు టెండర్లు రద్దు
- సదరు నేత తీరుపై వ్యవసాయ శాఖలో చర్చ

ఆగ్రోస్‌లో 'కమీషన్' దందా జోరుగా నడుస్తున్నదా? బిల్లులు చెల్లించాలంటే.. 10% కమీషన్ ముట్టాల్సిందేనా? ప్రతి బిల్లులోనూ 'నాకేంటి' అనే లెక్కలేస్తున్నారా? అంటే అవుననే సమాధానాలు వస్తున్నాయి. ఆగ్రోస్‌తోపాటు వ్యవసాయ శాఖలోనూ దీనిపైనే జోరుగా చర్చ జరుగుతున్నది. ఆగ్రోస్ కేంద్రంగా వసూళ్ల పర్వానికి ఓ రాజకీయ నేత తెరతీసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. బిల్లులు క్లియర్ కావాలంటే 10% కమీషన్ ఇవ్వాల్సిందేనని సదరు నేత కాంట్రాక్టర్లను బహిరంగంగానే బెదిరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బిల్లుల కోసం వచ్చిన కాంట్రాక్టర్లను 'నాకేంటి' అని ప్రశ్నిస్తున్నట్టు తెలిసింది.

హైదరాబాద్, మే 6 (నమస్తే తెలంగాణ): ధాన్యం కొనుగోళ్ల కోసం అవసరమైన పరికరాల సరఫరా బాధ్యతను ప్రభుత్వం ఆగ్రోస్ కార్పొరేషన్‌కు అప్పగించింది. కొన్నేండ్లుగా ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు, ఇతర పరికరాలను ఆగ్రోస్ సంస్థ టెండర్లు పిలిచి సేకరించి పౌరసరఫరాల సంస్థకు అందజేస్తున్నది. అయితే, ఆయా పరికరాల సరఫరాదారులకు రెండేండ్లుగా బిల్లులు సుమారు రూ.80 కోట్ల వరకు పెండింగ్‌లో ఉన్నట్టు తెలిసింది. ఇటీవల ఇందుకు సంబంధించి కొంత › 5వ పేజీలో